శర్మిలకు ఏమీ కాకుండా చూడు స్వామీ..' అని దేవుణ్ణి మనసులోనే ప్రార్థించింది.

మాటి మాటికీ కిటికీలో నుంచి గేటువైపుకు చూస్తోంది. వాచ్‌మన్ గేటు పక్కనే ఉన్న స్టూల్ మీద కూచుని కునికి పాట్లు పడుతున్నాడు. వాతావరణం చాలా నిశ్శబ్దంగా. రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి.

స్నిగ్ధ దృష్టి గేటువైపే ఉంది.

సరిగ్గా అప్పుడు కనిపించిందా దృశ్యం.

శర్మిల గేటు ఎక్కి అటూ,ఇటూ చూసి లోపలికి దూకేసింది. కిందపడి లేచి ఫ్యాంటుకు అంటిన దుమ్ము దులుపుకుని, పిల్లిలా నడుస్తూతన గదివైపు అడుగులేసి రాసాగింది.

★★★

''ఇంత రాత్రి వరకూ ఎక్కడి కెళ్లావే... నేనెంత కంగారు పడ్డానో తెలుసా....'' శర్మిల రోపలికి రావడంతోనే కోపంగా అంది స్నిగ్ధ.

''ష్... వార్డెన్ పొరపాటున చూసిందంటే, క్లాసు పీకి పాతికో, యాభయ్యో అడుగుతుంది'' అంది శర్మిల.

''చాల్లే కానీ.. యింతకీ నువ్వెక్కడికి వెళ్లావు?''

''నువ్వే అన్నావుగా.. నీ కెప్పుడు బుద్ధి వస్తుందే... అని- ఎర్లీ మార్నింగ్ బుద్ధొచ్చింది. ఈవినింగ్ జాబ్ వచ్చింది.''

''అదేం జాబ్?''

''దాబా లో.''

''దాబాలోనా?''

''అదేంటి. అలా ఈజీగా దాబాలోనా! అని అడుగుతావు. రోజూ బోల్డుమందికి కడుపులు నింపే ఉద్యోగం. మనం దయతలిస్తేనే వాడి కడుపు నిండుతుంది.''

''దాబాలంటే రాత్రింబవళ్లూ వుండాలి కదే... అయినా నీకింతకన్నా మంచి ఉద్యోగం దొరకలేదా? దాబాలేదు గీబా లేదు. బుద్ధిగా ఇంట్లోనే ఉండు..'' అంది స్నిగ్ధ.

''అయ్యో... యివ్వాళే కదే వెళ్లింది. పైగా నువ్వన్నావుగా 'నిన్నెవడు పెళ్లి చేసుకుంటాడే, నీకెలా పెళ్లవుతుందే' అని... చూస్తూవుండు... రెండ్రోజుల్లో ఎవడో ఓ గన్నాయి గాడిని తీసు కొచ్చి... 'వీడే నా కాబోయే మొగుడు' అని పరి చయం చేస్తాను.''

''చేశావు గానీ... ఈ దిక్కుమాలిన ఉద్యోగం మానేయవే...'' అంది స్నిగ్ధ.

''నా ఉద్యోగం సంగతి రేపొద్దున డిస్కస్ చేద్దాం గానీ, ఇంతకీ ఆ మానవుడికి బ్రీఫ్‌కేసు ఇచ్చావా?''

''ఇచ్చాను...''

''ఏమైనా ఇచ్చాడా? అదే. మీ మేలు ఎలా తీర్చుకోనండీ... అంటూ ఓ పాతికవేలో, యాభయ్యో...''

''నే నడగలేదు... అతను అడిగితే యిచ్చేలానే ఉన్నాడు. కానీ అది తప్పు కదా...''

తలమీద చేత్తో కొట్టుకుంది.

''అదేంటే.... అప్పటికీ తన విజిటింగ్ కార్డ్ యిచ్చి, మీకు ఎపుడే అవసరం వచ్చినా రండి... అని కూడా చెప్పాడే...''

''అలాగా... ఆ విజిటింగ్ కార్డ్ నాకివ్వవే... నే వెళ్లి అడిగేస్తా....''

''వదిలేయ్ శర్మీ... ఏదో మాట వరసకు అన్నంత మాత్రాన వెళ్లి అడుగుతామా? చేసిన మేలును తిరిగి పొందాలనుకోవద్దే...''

''గాడిద గుడ్డేం కాదూ... అయినా నిన్నని ఏం లాభం...'' అంది ఓ నిట్టూర్పు విడిచి.

''అద్సరే... నువ్వు తిన్నావా?''

''పీకల్దాకా... మరి నువ్వు...''

''తిన్నాను'' చెప్పింది స్నిగ్ధ.

ఆ టాపిక్ అక్కడితో ఆగిపోయింది. కానీ శర్మిల చేస్తోన్న ఉద్యోగం విషయం స్నిగ్ధ ఆలోచిస్తూనే ఉంది.

శర్మిల బాగా అలసి పోవడంతో నిద్రపోయింది.

★★★

ఫైల్స్‌లోని కాగితాల మీద సంతకం పెడు తున్నా, అతని మనసు మాత్రం స్నిగ్ధ మీదే ఉండి పోయింది జయసూర్యకు.

ఫైళ్లు కాగితంలో స్నిగ్ధ తనని 'రా రమ్మని' నవ్వుతూ ఆహ్వానిస్తున్నట్టుగా ఉంది. ఇన్నాళ్ల తరువాత. ఇన్నేళ్ల తరువాత. తనని, తన మనసునీ కదిలించిన ఆ అమ్మాయి... చిత్ర విచిత్రమైన ఊహలు..... కొత్త కొత్త స్పందనలు, భాషకందని భావోద్వేగం.

''సర్... స్టెనో పిలుపుకు ఉలికి పడ్డాడు.

''నేను వెళ్తున్నాను. ఫైల్స్ మొత్తం క్లియర్ అయ్యాయి. రేపు ఓసారి ఫారిన్ డెలిగేట్స్‌తో మాట్లాడతా నన్నారు. అలాగే ఇవాళ నైట్ మీకు రావుగారింట్లో డిన్నర్ ఉంది...''

''యస్సెస్... గుర్తుంది. నువ్విక వెళ్లు....'' అన్నాడు.

స్టెనో వెళ్లిపోయింది.

మళ్లీ స్నిగ్ధను గురించిన ఆలోచనలు.

నిన్నటి వరకూ ఆమె ఎవరో తెలియకుండా, ఇప్ప టి వరకూ ఆమె తన గురించి ఏమనుకుంటుందో తెలి యక పోయినా, ఆమె గురించి తనెందు కంత తాప త్రయ పడుతున్నాడు?

ఈ ఫీలింగ్ పేరేమిటి?

ప్రేమా?

ప్రేమంటే ఇదేనా?

ఆ పదమే అతనిలో అని ర్వచనీయమైన అనుభూతిని మిగిల్చింది.

మధురానుభూతిని కలిగిస్తోంది.

పదేపదే స్నిగ్ధ గుర్తొస్తోంది. స్నిగ్ధను కలుసుకుంటే బావుండునని పిస్తోంది. కానీ ఎలా? తనా అమ్మాయి ఎడ్రస్ అడగ నందుకు తనని తానే తిట్టుకుంటున్నాడు.

★★★

కారు డ్రైవ్ చేస్తున్నా స్నిగ్ధ గురించే ఆలోచిస్తున్నాడు జయసూర్య.

నిద్ర లేచింది మొదలు మళ్లా రాత్రి నిద్ర పోయే వరకూ బిజినెస్, మనీ ట్రాన్‌శాక్షన్స్, మీటింగ్, కాన్ఫరెన్స్‌లూ.... డిన్నర్‌లూ... అంతా మొనా టనీ... దాన్ని బ్రేక్ చేస్తే...?

(సశేషం)


సామాన్యమైన నైపుణ్యం, ధీమాతో ఒక బహుమతిని గెలుపొందండి




1వ బహుమతి:
మారుతి జెన్ కార్
రెండవ బహుమతి:
14'' పోర్టబుల్ కలర్ టి.వి. సెట్
కన్సొలేషన్ బహుమతులు:
ఎం.బి.ఎస్. పథకము ప్రకారము 200 కలర్ ఫోటోగ్రాఫిక్ కెమెరాలు & రిస్ట్‌వాచీలు



మీలో దాగియున్న ప్రతిభ, మేధా సంపత్తులతో ఈ దిగువ నిచ్చిన పరీక్షలో పాల్గొనండి... ఈ చిన్న పరీక్షద్వారా అద్భుతమైన బహుమతులను గెలుపొందండి.

ఈ ప్రశ్నలకు 7 రోజులలోగా జవాబులు పంపండి
1) ఈనాటి నిజమైన సూపర్‌స్టార్.........................
(షారూఖ్‌ఖాన్ / గోవిందా / సల్మాన్‌ఖాన్)
2) భారతీయ క్రికెట్ టీమ్‌కు కాబోయే కెప్టెన్ ఎవరు..................
(సచిన్ / అజయ్‌జడేజా / శ్రీనాథ్)
3) రాబోయే సాధారణ ఎన్నికలలో అత్యధిక సీట్లను గెలుచుకునే పార్టీ ఏది.........
(కాంగ్రెస్ / బి.జె.పి. / ఇతరులు)
మీ ఎంట్రీలను పంపండి:
SUNVISION TRADERS (18)
3 KAMAL VIHAR, DELHI-110 094

# మిడ్‌నైట్ ఛానెల్

## ఎం.ఆర్.రాజీ

రూ... నువ్వేన్నయినా చెప్పు... డబుల్ ఎక్స్‌లో వుండే మజానే లేదు'' రెండో రౌండ్‌లో వుండగానే అన్నాడు చటర్జీ.

''త్రిబుల్ ఎక్స్ అయితే దాని అమ్మలా ఉంటుందిరా... శిష్యా...''

కావాలంటే సెంచరీ పూర్తయిన నా సెక్స్‌లైఫ్ మీదొట్టు...'' తేజ మూడో రౌండ్‌లోకి ఎంటరవుతూ స్టేట్‌మెంటిచ్చాడు.

''త్రిబుల్ ఎక్స్... వాక్... డొకొస్తుంది.''

''మరి ఫోర్ ఎక్స్ అయితే...?''

''సెక్స్ మీదే వెక్సవుతాం...'' చటర్జీ చెప్పాడు.

బ్లూ ఫిలిం క్యాసెట్స్ మీద వాళ్ల టాపిక్ అలా అనర్గళంగా రౌండ్ రౌండ్‌కు పెరిగిపోతూనే వుంది.

చటర్జీ, తేజ యిద్దరూ అసిస్టెంట్ డైరెక్టర్లు.

డిస్కషన్స్‌లో పార్టిసిపేట్ చేయడం, అక్కడ మందు, చికెనూ అయిపోయాక, మిడ్‌నైట్ మసాలా టైంలో అందరూ షేర్ చేసుకొని దొంగచాటుగా తెచ్చుకున్న క్యాసెట్లు చూడ్డం... వాళ్లకి కొత్తేం కాదు...

''ఏంటో గురూ లైఫ్ బోర్ కొడుతూంది. ఆ ప్రొడ్యూసర్ గాడు చూడు... అలా ఓ లుక్కేసి, సెకండ్ హీరోయిన్‌ని పట్టేశాడు. పేకప్ చెప్పడమే ఆలస్యం... ప్రొడ్యూసర్‌తో ఝూమ్మంటూ వెళ్లిపోతుంది. మన మేమో దాని డ్రెస్సులూ, బ్యాగులూ కాపలా కాస్తూ, ఛ... ఛ... బ్రతుకు కనకష్టం అవుతుంది, అసిస్టెంట్ డైరెక్టర్ అంటే చింపేయొచ్చు అనుకున్నా... ఓ సినిమాకు చేసేయగానే మనం మణిరత్నం లెవల్‌కి వెళ్తాననుకున్నా... హూ... క్లాప్ బోర్డుకు మేకులు వూడితే కొట్టే స్థాయికి కొచ్చాం...''

ఛటర్జీ ఖాపోయేడు.

''ఏ అసిస్టెంట్ డైరెక్టర్ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం, అసిస్టెంట్ డైరెక్టర్ల చరిత్ర సమాప్తం. ఆకలి బాధలకు, ప్రొడ్యూసర్ల ఎక్స్‌ప్లాయిటేషన్లకు అంకితం...'' తూలుతూ శ్రీశ్రీ పొయెట్రీకి కొంత తన పైత్యం [illegible] యిచ్చి అన్నాడు తేజ.

''గురూ... శ్రీశ్రీ దగ్గరికి వెళ్లిపోయావా? నేనైతే శ్రీవేణి దగ్గరకి వెళ్లా...'' అన్నాడు చటర్జీ.

''డబుల్ ఎక్స్‌కే అంత టెంప్టైందుకు శిష్యా... బోల్డు ఎక్స్‌లు చూసినా కలగని థ్రిల్లింగ్ స్టోరీ ఒకటి చెబుతా... నాకు జీవితం మీదే విరక్తి వచ్చిందనుకో...

''చెప్పు... చెప్పు... గురువా నా నిషా దిగిపోక ముందే...'' తేజ కళ్లు మూసుకున్నాడు.

మూసుకున్న కళ్ల మధ్య శ్రీవేణి ఒళ్లు విరుచుకొని కనిపించింది.

★★★

వళ్లంతా వెచ్చటి ఆవిర్లు.

గదిలో బ్లూ కలర్ బల్బ్... నాసిరకమే అయినా అగరొత్తుల వాసన శ్రీ ముక్కుపుటాలు అదురుతున్నాయి.

మెల్లిగా తలుపు తెరుచుకుంది.

తేజకు ఎక్సయిట్‌మెంట్‌గా వుంది. అప్పుడప్పుడూ చిలక కొట్టుళ్లు కొట్టినా, యిలా డబ్బులిచ్చి,


ఒజోమెన్

క్యాప్సూల్స్

రెపరెపలాడే యువ్వనశక్తికి

సుఖమయ ఆనందానుభూతి కొరకు




అన్ని మందుల షాపులలో లభిస్తాయి


ఓ నైట్ అంతా మాట్లాడేసుకొని రావడం ఫస్ట్ టైమ్.

శ్రీవేణి లోపలికి అడుగుపెట్టింది.

మెరుపు తీగలా వుంది. బట్టల్లేని పాలరాతి శిల్పం లా వుంది. జారిపోయే పాదరసం లాంటి నునుపు శరీరాన్ని అంటిపెట్టుకుంది.

''సినిమాల్లో చేరివుంటే ఖచ్చితంగా హీరోయిన్ అయిపోయేది.'' అనుకున్నాడు.

''నేను బావున్నానా?'' గదిలోకి వస్తూనే అడి



గింది.

''అవును, కాదు'' రెండింట్లో ఏదీ చెప్పలేక పోయాడు, చిన్నపాటి వణుకు.

''పోనీ... ఈ చీర విప్పేస్తే అందంగా వుంటాను'' అంటూనే ఆలస్యం చేయకుండా చీర కుచ్చెళ్లను జార్చింది. సేఫ్టీ పిన్ కూడా లేనట్టుంది. కుప్పలా కూలి ఆమె పాదాల దగ్గర పడింది చీర.

పెటీకోట్‌లో వుంది చిన్న కంపనం. అది ప్రకంపనాలు సృష్టించడానికి సిద్ధంగా వున్న కంపనం... ఆమె చేయి బ్లౌజు హుక్కుల మీదికి వెళ్లింది.

క్షణాలు నివ్వెర పోయాయి.

గాలి వూపిరి పీల్చడం మరిచిపోయింది.

బ్లూ కలర్ బల్బు కళ్లు అప్పగించి చూస్తోంది.

ఆమె శరీరమ్మీద వున్న వలువలు... విలువలు కోల్పోతూ... నేల మీద పడ్డాయి.

అప్పుడు చూసాడు బట్టల్లేని పాలరాతి బొమ్మని. తన జీవితంలో ఎప్పుడూ చూడని దృశ్యం... కలలో కూడా వూహించని విషయం.

శరీరంలోని రక్తం మొత్తం సల సల మరుగుతున్న ఫీలింగ్. గభాలున ఆమెను మీదికి లాక్కున్నాడు. అతని చేతులు ఆమె శరీరంలోని అణువణువునూ శృతి మీటుతూ, అతని శరీరం ఆత్రంగా ఆమెను ఆక్రమించుకుంటూ.

★★★

ఆ రాత్రి అంతా వాళ్లిద్దరూ శృంగార సామ్రాజ్యంలో మునిగితేలారు. ఆదమరిచి నిద్ర పోవాలనే విషయం మరిచి పోయేరు. చిత్రంగా ఆరోజు తర్వాత మళ్లీ ఆమె దగ్గరకి వెళ్లాలని అనిపించలేదు తేజకు.

ఆమె శరీరంలోని ప్రతీ అణువు చూసి తనివి తీరా అనుభవించాక, 'యింకా ఏముందిలే...' అనే ఫీలింగ్... మరేమిటీ...

అప్పట్నుంచీ సెక్స్ మీద యింట్రెస్ట్ వున్నా... అమ్మాయిల దగ్గరికి వెళ్లాలనిపించలేదు తేజకు.

★★★

''గురూ... నీ ఎక్స్‌పీరియెన్స్ భలే బావుంది. ఏదైనా పత్రిక్కి 'సందేహాలు-సమాధానాలు' శీర్షిక్కి పంపిస్తే సమాధానం దొరుకుతుందేమో...'' చటర్జీ అన్నాడు.

''ప్చ్... అంతా అయోమయంగా వుంది. నా సమస్యకు పరిష్కారం ఏంటి? ఎన్ని ఎక్స్‌లు చూసినా, రొమాంటిక్ ఫీలింగ్ కలగడం లేదు... ఏదో ఈ డబుల్ ఎక్స్‌లు, త్రిబుల్ ఎక్స్‌లూ వున్నాయి. కాబట్టి... అలా గడిచిపోతోంది'' నిరాశతో నిట్టూర్పు విడిచేడు తేజ.

ఒక్క క్షణం ఆలోచించి అన్నాడు చటర్జీ.

''గురూ... నీ సమస్యకు పరిష్కారం నా దగ్గరే వుంది. ఓ అయిదొందలు కొట్టించు...'' అన్నాడు.

''ఏంటది?''

''అయిదొందలకు ఓ.కే నా?''

''అలాగే...''

''అయితే నాతో పద...''

తేజ లేచాడు.

★★★

''నాకెంతో భయంగా యిబ్బందిగా వుంది. నాలో ఏ స్పందనలూ లేవు. అయినా మళ్లీ నన్ను యిక్కడికి తీసుకొచ్చావేంటి?'' ఓ కాల్‌గర్ల్ యింటికి తీసుకు వచ్చిన చటర్జీతో అన్నాడు తేజ.

''ఈవిడ ఫ్యామిలీటైప్... పైగా మంచావిడ... అన్నీ సర్దుకుంటాయి. బెస్టాఫ్ లక్...'' అంటూ బయటకు వెళ్లాడు.

టెన్షన్‌గా వుంది తేజకు.

తలుపు తెరచుకుంది.

కాలి మువ్వల సవ్వడి.

కళ్లు తెరవాలన్న భయంగా వుంది.

అడుగుల శబ్దం దగ్గరైంది.

''ఏవండీ...''

కళ్లు తెరవలేదు తేజ.

మెల్లిగా అతని నుదురు మీద ముద్దు పెట్టుకున్న శబ్దం.

కళ్లు తెరిచాడు.

నుదిట బొట్టు, జడలో మల్లెలు, కాటన్ చీర, చెవులకు దుద్దులు... నిండుగా కప్పుకున్న పైట.

అతనిని దగ్గరగా లాక్కుంది. ప్రేమగా అతని తలను తన గుండెల మధ్య దాచేసింది. చిన్న కదలిక...

అతని చేయి అప్రయత్నంగా ఆమె నడుమ్మీదికి చేరింది. మరో చేయి భుజాల చుట్టూ పడింది. ఆమె అతడ్ని తన గుండెలకు గట్టిగా హత్తుకుంది.

అతని శరీరంలో కదలిక మొదలైంది. అతని చేయి ఆమె చీర కుచ్చెళ్ల మీదికి వెళ్లింది.

''ప్లీజ్'' అంది ఆమె అడ్డు చెబుతూ.

అతను ఆమె గుండెల మీద తన పెదవులతో ఆడుకునే ప్రయత్నంలో, ఆమె బ్లౌజ్ తీసేసే ప్రయత్నం చేసాడు.

''ప్లీజ్ సిగ్గేస్తుంది వద్దు...'' అంది.

అతను రెచ్చిపోతున్నాడు.

ఆమె అతడ్ని వారిస్తూ, మరో పక్క సహకరిస్తోంది. ఆమె నుంచి దుస్తులను వేరు చేసే ప్రయత్నంలో అతను విఫలమవుతూనే రెచ్చిపోతున్నాడు.

ఆమె 'సిగ్గేస్తుంది' అని అంటూ వుంటే మరింత రెచ్చిపోతున్నాడు.

ఆమె శరీరంలోని ఏ భాగమూ చూడకపోయినా, అతను టెంప్ట్ అవుతూనే వున్నాడు.

ఆమెను మెల్లి మెల్లిగా ఆ...క్ర...మిం...చు...కుం...టూ... ఆమె మీద వాలిపోయాడు.

★★★

''థాంక్యూ డార్లింగ్... మరచిపోలేని సుఖాన్ని అందించావు. మళ్లీ మరోసారి... అర్ధరాత్రి దాటుతుండగా అన్నాడు తేజ.

''అమ్మో... వద్దు...'' అంది.

అతను వూర్కోలేదు... మళ్లీ రెచ్చిపోయాడు. ఈ సారి ఆవిడ తన దుస్తుల మీద చేయి వేయకుండానే సహకరించింది.

అయినా అతడికీ అనుభవం కొత్తగా, మత్తుగా వుంది.

★★★

''శిష్యా... చాలా థాంక్స్‌రా... నాకు మళ్లీ మళ్లీ... వెళ్లాలని వుంది ఆవిడ దగ్గరకి....'' అన్నాడు రెండోరోజు మూడో రౌండ్‌లో తేజ.

''సారీ గురూ... ఆవిడ వేరే వూరెళ్లిపోయింది. మరో కాల్‌గర్ల్ వుంది. కావాలా?''

''వద్దు... ఆమె అయితేనే ఫ్యామిలీ టైప్‌లో వుంది. కాల్‌గర్ల్ అయితే, సిగ్గు విడిచి, బట్టలు విడిచి, సెక్స్‌లో థ్రిల్ లేకుండా చేస్తారేమో...''

''అయితే ఓ పన్జెయ్ గురూ... శుభ్రంగా పెళ్లి చేసుకో... ఈ బాధ వుండదు''

తేజ ఆలోచనలో పడ్డాడు.

★★★

నెల రోజుల్లో తేజ పెళ్లి జరిగిపోయింది. డబుల్ ఎక్స్, త్రిబుల్ ఎమ్ క్యాసెట్స్ చూడ్డం మానేశాడు. పెళ్లాంతో బుద్ధిగా కాపురం చేసుకుంటున్నాడు.

ఓ కొత్త ప్రొడ్యూసర్ తేజకు డైరెక్టర్‌గా అవకాశమిచ్చాడు. చటర్జీ కో-డైరెక్టర్ అయ్యాడు. అయినా అతడ్ని తన బెస్ట్ ఫ్రెండ్‌గానే చూస్తున్నాడు తేజ.

మరో ఆరు నెలల తర్వాత చటర్జీ డైరెక్టరయ్యాడు.

ఇద్దరూ బుద్ధిగా వుంటున్నారు.

★★★

అతి ఎప్పుడూ వెగటే.

డబ్బుకు శరీరాన్ని అమ్ముకునే అమ్మాయి సిగ్గు విడిచి, బట్టలు విడిచి, బరి తెగించి, యిదిగో శరీరం అనుభవించు... అనేసరికి తేజకు 'సెక్స్' మీద వున్న థ్రిల్ 'అతి'గా మారి వెగటు అయింది. ఆ విషయం గమనించిన చటర్జీకి జ్ఞానోదయమైంది.

అందుకే కాల్‌గర్ల్ నాటకమాడి, ఆమెచేత ''సిగ్గేస్తుంది'' నాటకం ఆడించి 'గుప్పిట' వుంటేనే ఏదైనా థ్రిల్‌గా వుంటుందని తేజకు అనిపించేలా చేసి, తనూ మారగలిగాడు. తన స్నేహితుడ్నీ మార్చగలిగాడు.